# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 339 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 27-1-2025 | వెల : .రూ. 5.00




## మండలానికో ఊరంటే ఏడాదైనా పూర్తి కావు

- ప్రజలకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

హైదరాబాద్
మండలానికో ఊరు పేరిట ప్రభుత్వ పథకాలను అమలు చేయడం ప్రజలను మోసం చేయడమేననీ, ఈ రీతిన అమలు జరిపితే 60 ఏండ్లైనా పూర్తికావని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు ఎక్స్ వేదికగా విమర్శించారు. ప్రజలకిచ్చిన హామీలను వెంటనే

-మిగతా 2 లో



# ఢిల్లీలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

- ప్రత్యేక అతిథిగా ఇండోనేషియా ప్రెసిడెంట్
- కనుల పండువగా సాగిన కళా ప్రదర్శనలు
- ఆకట్టుకున్న పలు రాష్ట్రాల శకటాలు
- ఒక్కో రాష్ట్రం నుంచి ఒక్కో థీ మ్ తో ఏర్పాటు
- రాష్ట్రపతి, ఇండోనేషియా ప్రెసిడెంట్ ను స్వాగతించిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):
దేశవ్యాప్తంగా రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. 'స్వర్ణిమ్ భారత్, విరాసత్ ఔర్ వికాస్' అనే థీమ్‌తో పలు శకటాలను రూపొందించారు. ఈ వేడుకల్లో బ్రహ్మోస్ , ఆకాశ్ క్షిపణులతోపాటు పినపాక మల్టీ బ్యారెల్ రాకెట్ లాంఛర్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

-మిగతా 2 లో



## రోల్‌మోడల్‌గా తెలంగాణ

- అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు
- 27 రోజుల్లో రూ.2 లక్షల రుణమాఫీ
- మహిళా సాధికారతకు సర్కార్ పెద్దపీట
- రాజ్యాంగ సమాఖ్య స్ఫూర్తితో ముందుకు
- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

హైదరాబాద్
"తెలంగాణ దేశానికి రోల్‌మోడల్‌గా నిలుస్తున్నది. ఏడాది కాలంలోనే అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజాప్రభుత్వం పరుగులు పెట్టిస్తున్నది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముకగా

-మిగతా 2 లో



## పాలమూరును ఎండబెట్టింది నువ్వు కాదా..?

- పథకాలు ఇవ్వాలంటే దరఖాస్తులు అవసరమా?
- కలెక్టర్లతో తమ్ముడికి సలాం కొట్టిస్తున్నావ్ :
- సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ఆగ్రహం

గజ్వేల్
పాలమూరు జిల్లా ఎండిపోవడానికి సీఎం రేవంత్ రెడ్డి, మారిన పార్టీల ప్రభుత్వాలే కారణమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. 'కేసీఆర్ హయాంలో పాలమూరు ఎండిపోయిందని' సీఎం రేవంత్ రెడ్డి కొస్గి మండలం చంద్రవంకలో చేసిన వ్యాఖ్యలపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

-మిగతా 2 లో



## హుస్సేన్‌సాగర్‌లో అగ్ని ప్రమాదం

- రెండు బోట్లలో చెలరేగిన మంటలు..
- 'భారతమాత ఫౌండేషన్' మహా హారతి కార్యక్రమంలో బాణసంచా పేలి ఘటన

హైదరాబాద్
హైదరాబాద్ హుస్సేన్ సాగర్‌లో రెండు బోట్లలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. బాణసంచా పేలి రెండు పడవల్లో మంటలు చెలరేగి దగ్ధమయ్యాయి. వివరాల్లోకి వెళితే.. ఆదివారం గణతంత్ర దినోత్సవం

-మిగతా 2 లో

# వ్యవసాయాన్ని పండుగగా మార్చాం

### సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజలకు అంకితం

- పరిశ్రమలు వస్తుంటే బీఆర్ఎస్ కండ్లు మండుతున్నాయి
- విద్యా ఉద్యోగాల్లో రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెడతాం
- కాంగ్రెస్ మాట ఇస్తే.. ఎప్పటికీ వెనక్కి తగ్గదు ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి
- ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల పథకాలు ప్రారంభం



మహబూబ్‌నగర్ జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):
దేశ ప్రజల చూపు తెలంగాణ వైపు మళ్లేలా పథకాలను ప్రారంభించి సంక్షేమంలో అగ్రభాగాన నిలిచామని, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి నిరంతరం కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా

-మిగతా 2 లో



## 100వ ప్రయోగానికి ఇస్రో సిద్ధం..!

-ప్రయోగ వేదికపైకి జీఎస్ఎల్వీ 15ఎఫ్ రాకెట్..!

హైదరాబాద్
భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో మైలు రాయికి చేరుకునేందుకు సిద్ధమైంది. జనవరి 29న శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి వందో ప్రయోగం చేపట్టనున్నది. జీఎస్ఎల్వీ-ఎఫ్15

-మిగతా 2 లో

## జూలై తర్వాత జరిగిన ఆక్రమణలపై దృష్టి

- ఇప్పటి వరకు వంద ఫిర్యాదులపై క్షేత్రస్థాయి పరిశీలన
- గూగుల్ మ్యాప్‌లు, సర్వేఆఫ్ ఇండియా సహకారంతో ఆక్రమణల గుర్తింపు
- త్వరలోనే కూల్చివేతలుంటాయంటున్న హైడ్రా బృందం

హైదరాబాద్‌జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):
ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న చెరువులలో కబ్జాలను తేల్చాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. జూలై 2024లో హైడ్రా ఏర్పాటు తర్వాత చెరువుల్లో ఆక్రమణలను మొదట గుర్తించి ఆ తర్వాత పాత వాటిపై దృష్టి పెడదామంటూ హైడ్రా

-మిగతా 2 లో



**తెలుగు పంచాంగం 26/1/2025,సోమవారం**

సమయ సమాచారం:
సూర్యోదయం: ఉదయం 6:49
సూర్యాస్తమయం: సాయంత్రం 6:06
తిథి:
కృష్ణ పక్ష త్రయోదశి
ప్రారంభం: జనవరి 26 రాత్రి 11:45
ముగింపు: జనవరి 28 ఉదయం 2:10
నక్షత్రం:
ఉత్తర
ప్రారంభం: జనవరి 25 రాత్రి 11:58
ముగింపు: జనవరి 27 ఉదయం 2:32
హస్త
ప్రారంభం: జనవరి 27 ఉదయం 2:32
ముగింపు: జనవరి 28 ఉదయం 5:15
శుభ సమయాలు:
అమృతకాలం: ఉదయం 10:15 నుండి 11:50 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:00 నుండి 12:44 వరకు
అశుభ సమయాలు:
రాహుకాలం: ఉదయం 8:13 నుండి 9:35 వరకు
యమగండం: ఉదయం 10:58 నుండి 12:20 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 11:05 నుండి 11:50 వరకు
సాయంత్రం 3:00 నుండి 3:45 వరకు
వర్జ్యం: రాత్రి 7:15 నుండి 8:50 వరకు
పండితుల సూచన:
సోమవారం రోజున పర్వతీ పతిని పూజించడం శుభప్రదం. శివారాధన ద్వారా ఆధ్యాత్మిక శక్తి మరియు శాంతి లభిస్తాయి.

# షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నాయకత్వం లోని మున్సిపాలిటీ అభివృద్ధి

-కౌన్సిలర్ నడి కూడా సరిత యాదగిరి యాదవ్
22వ వార్డులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
-త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన స్థానిక కౌన్సిలర్ నడికూడ సరిత యాదగిరి యాదవ్



**షాద్ నగర్, జనవరి 26(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా షాద్నగర్ మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు భగత్ సింగ్ కాలనీలో యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన జండా వందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కౌన్సిలర్ నడికుడ సరిత యాదగిరి యాదవ్ హాజరై త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశ స్వతంత్రం కోసం ఎందరో బలిదానాలు చేశారని, అలాంటి మహనీయులకు నివాళులర్పించాలని కోరారు. ఐదు సంవత్సరాల కౌన్సిలర్ పదవి కాలం సంతృప్తినించిందని, వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశానని, వార్డులో సిసి రోడ్లు డ్రైనేజీలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. ముఖ్యంగా దాతల ఆర్థిక సహాయం కాలనీవాసుల సహకారంతో,భగత్ సింగ్ కాలనీలో కట్ట మైసమ్మ పోచమ్మ ఆలయాలను పునర్నిర్మానం చేయడం, బొడ్రాయిని నిలబెట్టడం అదృష్టంగా భావిస్తున్నాని తెలిపారు. పార్టీలకతీతంగా వార్డు ను సొంత కుటుంబంల భావించాన ని, భవిష్యత్తులో వార్డు అభివృద్ధి కోసం ఎల్లవేళల కృషి చేస్తానని కౌన్సిలర్ నడి కూడా సరిత యాదగిరి యాదవ్ అన్నారు . షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న నాయకత్వంలోని షాద్నగర్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నడికుడి యాదగిరి యాదవ్, నరసింహులు యాదవ్ పిప్పళ్ళ వెంకటేష్ యాదవ్, కింది భాయ్ మహేందర్, మంచిర్యాల రమేష్, కాలనీవాసులు బిక్షపతి ముదిరాజ్, శేఖర్ అప్ప, పిట్టల పెంటయ్య, లక్ష్మయ్య, రామారావు, యూత్ సభ్యులు నవీన్, సంతోష్, శ్రీశైలం యాదవ్, అఖిల్, కుదూస్, యాదయ్య, శేఖర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ మరియు స్వామి వివేకానంద విగ్రహాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





**ఇబ్రహీంపట్నం,జనవరి 26( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
తుర్క యాంజాల్ మున్సిపాలిటీ పరిధిలో కమ్మగూడ లో డా. బి ఆర్ అంబేద్కర్ మరియు స్వామి వివేకానంద విగ్రహాలను ఆవిష్కరించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి . ఈ కార్యక్రమం లో రాష్ట్ర రోడ్డు డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి , మున్సిపల్ చైర్మన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి, స్థానిక కౌన్సిలర్ కోషిక ఐలయ్య,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈ సీ శేఖర్ గౌడ్,మల్ రెడ్డి యాదిరెడ్డి, యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి,కొత్తకుర్మ శివకుమార్, గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, కుంట గోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తక్కలపల్లి లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**యాచారం,జనవరి 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
యాచారం మండల పరిధిలోని తక్కలపల్లి లో వాసవి క్లబ్ అధ్యక్షులు ప్రొద్దుటూరు సురేంద్ర గుప్తా ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మహాత్మా గాంధీ విగ్రహం వద్ద విగ్రహానికి పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో యాచారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహ , ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు , మేడిపల్లి మాజీ సర్పంచ్ బోడ కృష్ణ తక్కెళ్ళపల్లి కాంగ్రెస్ నాయకులు మల్లేష్ మరియు వాసవి క్లబ్ సభ్యులు నరేష్ , రాజు పి ఆర్ జి ఫౌండేషన్ అధ్యక్షులు ప్రొద్దుటూరి. రవీందర్ గుప్త , తదితరులు పాల్గొన్నారు

## మిల్లెట్స్ టిఫిన్స్ ఆరోగ్యానికి చాలా మంచిది

-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు
-పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



**షాద్ నగర్, జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
షాద్ నగర్ పట్టణంలోని స్థానిక విజయ్ నగర్ కాలనీ సాహి శాంతి స్కూల్ ఆవరణలో లో గల భార్గవి టిఫిన్ సెంటర్ లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారు ఆల్పాహారం స్వీకరించడం జరిగింది.
అక్కడ ఉన్న ఆల్పాహారం ప్రత్యేకత గురించి టిఫిన్ సెంటర్ నిర్వాహకులు భార్గవి రాఘవేందర్ సింగ్ విష్ణువర్ధన్ రెడ్డి గారికి వివరించడం జరిగింది ఇక్కడ టిఫిన్ సెంటర్ లో మిల్లెట్స్ తో చేసిన దోష, ఇడ్లి, పొంగల్ మరియు అన్ని రకాల విజిటెబుల్స్ జ్యూస్ దొరుకుతుందని ఇలా మానవ ఆరోగ్యానికి ప్రయోజనం ఇచ్చే ఆల్పాహారం మాత్రమే దొరుకుతుందని అన్నారు. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మన షాద్ నగర్ పట్టణంలో మిల్లెట్స్ తో తయారు చేసిన రుచికరమైన, ఆరోగ్యవంతమైన ఆల్పాహారాన్ని షాద్ నగర్ ప్రజలు వినియోగించుకోవాలని విష్ణువర్ధన్ రెడ్డి గారు తెలపడం జరిగింది. టిఫిన్ సెంటర్ నిర్వాహకులను విష్ణువర్ధన్ రెడ్డి గారు అభినందించడం జరిగింది. విష్ణువర్ధన్ రెడ్డి గారితో పాటు బిజెపి నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, మోహన్ సింగ్, చేగు సుధాకర్, పాల్గొన్నారు

## కల్వకుర్తిలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కల్వకుర్తి, జనవరి 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి పట్టణంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కల్వకుర్తి మండల సగర సంఘం అధ్యక్షుడు వావిలాల సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం నాయకులు, పెద్దలు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. వేడుకల్లో జాతీయ పతాకావిష్కరణ, గణతంత్ర దినోత్సవ సందేశం, మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వావిలాల సురేష్ మాట్లాడుతూ, “మనం సమాజానికి సేవచేయడం ఎంతగానో ముఖ్యం. ప్రతి ఒక్కరూ సమాజ హితం కోసం పాటుపడాలి” అని తెలిపారు. ఈ వేడుకలు సమాజంలో దేశభక్తిని మరింతగా పెంపొందించడంలో మరియు ఐక్యతను చాటడంలో సఫలమయ్యాయి.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**దేవరకొండ, జనవరి 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
శేరిపల్లి గ్రామ పంచాయతీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాడెం సత్తయ్య యాదవ్, గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు. వేడుకలు ఆర్భాటంగా జరుపుకుని, దేశభక్తి గీతాలు పాడారు. అనంతరం, పతాకావిష్కరణ చేసి, గణతంత్ర దినోత్సవానికి సంబంధించిన చరిత్రను గుర్తు చేసుకున్నారు. గ్రామ ప్రజలు, నాయకులు, సిబ్బంది అందరూ దేశభక్తి చాటుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రక్తదాన శిబిరము మరియు అవయవ దాన అవగాహన కార్యక్రమము

-ఇండియన్ పీడియాట్రిక్ అకాడమీ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం
-కార్యక్రమాన్ని షాద్నగర్ పట్టణ ప్రముఖ డాక్టర్ ప్రేమ్ కుమార్
-రక్తదానం చేసిన 24వ వార్డు సభ్యులు జీవన్ సంపత్



**షాద్ నగర్, జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రక్తదానం వలన ఒకరి ప్రాణాన్ని నిలిపిన వారమవుతామని, అవయవ దానం వల్ల మరొక జన్మ లభిస్తుందని డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు. షాద్నగర్ పట్టణ ప్రభుత్వ దవాఖానాలో ఇండియన్ పీడియాట్రిక్ అకాడమీ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో పట్టణ ప్రముఖ డాక్టర్ ప్రేమ్ కుమార్ రక్తదాన మరియు అవయవదాన అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 24వ వార్డు సభ్యులు జీవన్ మరియు సంపత్ లు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రేమ్ కుమార్ తో పాటు కాంగ్రెస్ నాయకుడు ఇంజమూరి గోపాల్, యువసత్తా లక్ష్మణ్, జీవన్, సంపత్, వెంకట్ రెడ్డి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన మందులు అందివ్వాలి

-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
-రాయల్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్ ప్రారంభం



**షాద్ నగర్, జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):** నాణ్యమైన మందులు ప్రజలకు అందివ్వాలని అలాగే డాక్టర్స్ రాసిన ప్రెస్క్రిప్షన్ ప్రకారం మంచి మందులను ఇవ్వాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు . షాద్ నగర్ పట్టణం లోని నాగుల పల్లి రోడ్ లో విజ్ఞాన్ డిగ్రీ కాలేజీ పక్కన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు అత్యంత సన్నిహితులు అన్వర్ గారి కుమారుడు అసద్ (రిజిస్టర్డ్ ఫార్మాసిస్ట్) నూతనంగా ప్రారంభించిన రాయల్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్ ను ఎమ్మెల్యే శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ ను అన్వర్ పూలబొకే శాలువ తో సన్మానం చేశారు. ఇందులో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, బాబర్ అలీ ఖాన్, మొహమ్మద్ ఇబ్రహీం,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని అన్వర్ ను సన్మానించి అభినందనలు తెలిపారు.ద

# బీజేపీ నీ బలోపేతం కోసం చేద్దా



**మర్రిగూడ, జనవరి 26 ( నిలగిరి ఎక్స్ ప్రెస్ )**
మర్రిగూడ మండలం యరగాండ్లపల్లిలో బీజేపీ బూతు స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. బూతు అధ్యక్షులు అతగోని శ్రీరామ్ , చామకూర జగదీష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ బలోపేతం కోసం సభ్యత్వాల నమోదు, యాక్టీవ్ మెంబెర్ షిప్ గురించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా పార్టీ గెలుపే లక్షంగా పార్టీని ఎలా ముందుకు తీసుకువెళ్ళాలి మరియు పలు అంశాలతో కూడిన ఎజండాలతో సమావేశం నిర్వహించారు. ఏక వాక్య తీర్మాణంతో పలు అంశాలమీద ఆమోదం తెలుపడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు నారోజు కుమారస్వామి చారి పాల్గొని పార్టీని దశల వారీగా ఎలా బలోపితం చెయ్యాలి, స్థానిక ఎన్నికలను ఏవిదంగా ఎదురుకోవాలి అనే అంశాలపై దశ దిశ నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు పంగ యాదయ్య, అవాంఛల దామోదర్, పంగ లక్ష్మణ్, దండేటికర్ మహేష్, అజిలాపురం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపు, ఓటములు సహజం : క్యామ మల్లేష్



**మునుగోడు, జనవరి 26( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మునుగోడు నియోజకవర్గం నారాయణపురం మండల పరిధిలోని జనగాం గ్రామంలో నిర్వహించిన జనగాం ప్రీమియర్ కబడ్డీ లీగ్ సీజన్-4 మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొని విజేతలుగా నిలిచినవారికి బహుమతులు అందించిన భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, క్రీడా స్ఫూర్తిని చా టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి , బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# షాద్ నగర్ మున్సిపల్ అభివృద్ధిలో చైర్మన్,కౌన్సిలర్ల పాత్ర వెలకట్టలేనిది

-ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి
-పదవి విరమణ సందర్భంగా చైర్మన్,కౌన్సిలర్స్,కో ఆప్షన్ మెంబెర్స్ ని సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
-చైర్మన్, కౌన్సిలర్లనుసన్మానించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్
-పాల్గొన్న పలు పార్టీల నాయకులు




**షాద్ నగర్, జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
షాద్ నగర్ మున్సిపల్ అభివృద్ధిలో చైర్మన్ మరియు కౌన్సిలర్ల పాత్ర వెలకట్టలేనిదని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం షాద్ నగర్ మున్సిపల్ కార్యాలయావరణలో పదవి విరమణ పొందుతున్న కౌన్సిలర్లను సన్మానించిన అనంతరం మాట్లాడారు. గడిచిన ఐదేళ్లలో పట్టణంలోని అన్ని కాలనీలు అభివృద్ధి చేసేందును మీ వంతుగా కృషి చేశారని, మీ పనితీరు ఆదర్శనీయమని కొనియాడారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, కొత్తూరు జడ్పిటిసి శ్రీలత, సత్యనారాయణ, పలు పార్టీ నాయకులు నాగిళ్ల గోపాల్ గుప్తా,అందె బాబాయ్య చైర్మన్,కౌన్సిలర్స్,కో ఆప్షన్ మెంబెర్స్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ కౌన్సిలర్స్ ఈశ్వర్ రాజు,శ్రీనివాస్ గౌడ్, కానుగ అనంతయ్య,బచ్చల నర్సిములు,జిటి శ్రీనివాస్,ఈగ వెంకట్ రెంరెడ్డి,కొందుటి మహేశ్వరి, శాంతమ్మ,చెట్ల పావని నర్సిములు,ఆరిపా బేగం,ప్రేమలత యుగేందర్, మానస యాదగిరి, పిల్లి శారదాశేఖర్,జూపల్లి కౌసల్య శంకర్,అగ్గనూరి విశాల,మాధురి నందకిషోర్, నడికుడ సరిత యాదగిరి,యండి సర్వర్ ఫషా,పులిమామిడి లతశ్రీ, క్రిష్ణ వేణి,ఆకుల చంద్రకళ, కో ఆప్షన్ మెంబెర్స్ , శారాజ్ బేగం, ఎం.ఎస్ పద్మ మరియు బిఆర్ఎస్ నాయకులు బిఎస్ సుధీర్, అడ్డు ఎజాజ్,దినేష్ సాగర్, శివా చారి,కాటా సుదీర్,గుట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహ కాలనీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

-నెహ్రూ విగ్రహం వద్ద జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
-కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి
-గణతంత్ర దినోత్సవ వేడుకలు అనంతరం గ్రంథాలయ కమిటీ నాయకులకు సన్మానం



**షాద్ నగర్, జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
షాద్ నగర్ పట్టణ మున్సిపల్ పరిధిలోని 24 వ వార్డులో చాచా నెహ్రూ విగ్రహం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ నాయకుడు ఇంజమూరి గోపాల్, టాప్ సన్ వెంకటేష్, ఆర్ ఎన్ రాజు, ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జాతీయ పతాకావిష్కరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. జాతీయ పతాకావిష్కరణ తర్వాత జాతీయగీతం తో వందన సమర్పణ గావించి, కార్యక్రమానికి విచ్చేసిన పలువురు చిన్నారులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నూతన గ్రంథాలయ చైర్మన్ కొప్పుల మదన్మోహన్ రెడ్డి, గ్రంథాలయ ఆర్గనైజర్ మరియు మీడియా సెక్రెటరీ అల్వాల దర్శన్ గౌడ్, లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంజమూరి గోపాల్ తో పాటు టాప్ సన్ వెంకటేష్, గుర్రం రవీందర్ రెడ్డి,మాజీ వార్డ్ సభ్యుడు ఆర్ఎన్ రాజు, మధుసూదనా చారి, న్యాయ వాదులు కృష్ణశర్మ, నరేందర్, రఘుమారెడ్డి, జీవన్, సంపత్, వెంకట్ రెడ్డి, యాదయ్య లతో పాటు మీడియా మిత్రులు, పలువురు కాలనీ వాసులు పాల్గొని గణతంత్ర దినోత్సవ సంబరాలను అంబరాన్ని అంటించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు తమ కాలనీలో ఘనంగా జరగడం పట్ల కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.

# శ్రీచైతన్య విద్యా సంస్థల సెంట్రల్ కిచెన్ లైసెన్స్ రద్దు

**హైదరాబాద్, జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: హైదరాబాద్ మాదాపూర్‌లోని శ్రీచైతన్య విద్యా సంస్థలకు సంబంధించిన సెంట్రల్ కిచెన్ లైసెన్స్‌ను ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ రద్దు చేసింది. కిచెన్‌లో ఆహార తయారీని తక్షణమే నిలిపివేయాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఉత్తర్వులు ఉల్లంఘించి వంట తయారు చేస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.శ్రీచైతన్య విద్యాసంస్థలోని కిచెన్‌లో శు క్రవారం నాడు ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ కిచెన్ నుంచే గ్రేటర్ హైదరాబాద్‌లోని చైతన్య కాలేజీల హాస్టళ్లకు ఫుడ్ సరఫరా చేస్తున్నట్టు ఫుడ్ సేఫ్టీ అధికారులు గుర్తించారు. ఇక్కడ వండే భోజనాన్ని హాస్టళ్లలోని వేల మంది విద్యార్థులకు రోజూ అందజేస్తున్నారు. వేల మందికి భోజనాన్ని తయారు చేస్తున్న కిచెన్ అపరిశు భ్రంగా ఉండటంపై ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కిచెన్‌లో పాడైపోయిన ఆహార పదార్థాలు నిల్వ ఉన్నట్టు గుర్తించారు.సుమారు 125






కిలోల గడువు తీరిన ఆహార పదార్థాలను అధికారులు సీజ్ చేశారు. బియ్యం, కూరగాయలు, పప్పుదినుసులను అపరిశుభ్ర వాతావరణంలో స్టోర్ చేస్తున్నట్టు గుర్తించారు. కిచెన్, స్టోర్ రూమ్‌లో బొద్దింకలు, ఎలుకలు తిరుగుతున్నట్టు గుర్తించిన అధికారులు, కిచెన్‌ను సీజ్ చేయాలని, ఫుడ్ లైసెన్స్‌ను రద్దు చేయాలని ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చారు. ఈ మేరకు అధికారులు మాదాపూర్(ఖానామెట్)లోని చైతన్య విద్యా సంస్థల సెంట్రల్ కిచెన్ లైసెన్స్‌ను రద్దు చేస్తూ ఫుడ్ సేఫ్టీ అధికారులు తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. కిచెన్‌లో ఆహార తయారీని తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు. ఉత్తర్వులు ఉల్లంఘించి వంట తయారు చేస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నింగికెగిసిన మువ్వన్నెల జెండా

**కడ్తాల్, జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
భారతదేశ ప్రజహక్కులను, ఆత్మాభిమానాలను కాపాడుకునేందుకు డాక్టర్ బీఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26న జాతీయ పతాకాన్ని ప్రజలు సంతోషాలతో జాతీయ జెండా పండుగను నిర్వ హించారు. ఆదివారం 76వ, గణతంత్ర దినోత్సవం సందర్భంగా కడ్తాల్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ ముంతాజ్ బేగం , ఎంపీడీఓ కార్యాలయం ముందు ఎంపిడిఓ సుజాత, సింగిల్ విండో కార్యాలయం వద్ద డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, పోలీసేసన్ ముందు ఇన్స్పెక్టర్ శివప్రసాద్ , పశువైద్య కార్యాలయం వద్ద పశువై ద్యాధికారి భాను నాయక్ , వ్యవసాయ కార్యాలయం వద్ద ఏఓ శ్రీలత, బీసీ సంఘం కార్యాలయం వద్ద ఆ సంఘం అధ్యక్షు లు పిప్పల వెంకటేష్, ఆయా గ్రామ పంచాయతీ



కార్యాలయాల ముందు కార్యదర్శులు, పాఠశాల ముందు ప్రధానోపాధ్యాయులు, వివిధ పార్టీ కార్యాలయాల ముందు ఆ యా పార్టీల అధ్యక్షులు జాతీయ జెండాలను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో మాజీ డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, వైస్ చైర్మన్ గుడురు భాస్కర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్, మాజీ సర్పంచ్ గుడురు లక్ష్మీనరసింహారెడ్డి, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్, దోనదుల సత్యం, రామకృష్ణ, ఎంపీటీసీ గూడురు శ్రీనివాస్ రెడ్డి, సేవ్యనాయక్, వెంకటేష్, జోగు వీరయ్య, చందోజీ, యాదగిరి రెడ్డి. లాయక్ఆలీ, భిక్షపతి తదితరులు ఉన్నారు.

# సమాజ శ్రేయస్సుకు కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి





-మజీ వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్

**కడ్తాల్, జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కాలుష్య రహిత సమాజ శ్రేయస్సు కొరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆనంద్ ఆధ్వర్యంలో డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,అభిమానులతో కలిసి బావండ్లపల్లి ఆనంద్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు



బాధ్యతగా మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించాలన్నారు. మొక్కలు అడవులుగా మారితే కాలుష్యాన్ని నివారించడంతోపాటు వర్షాలు అధికంగా పడే అవకాశాలు ఉన్నాయని, దాంతో రైతులు పండించే పంటలకు సాగునీరు అందుతుందని, అదేవిధంగా సాగు, తాగునీటికి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఆయన తెలిపారు. అనంతరం మాజీ వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్ జన్మదినం సందర్భంగా గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు. మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జోగు వీరయ్య, గంప శ్రీను, రామకృష్ణ, మంగళపల్లి నరసింహ, వేంకటయ్య, హరిచంద్ నాయక్, రమేష్, సేవ్య, పండు నాయక్, అంజీ, తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.
**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.
చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

## తోటపల్లి, ఎల్లికట్ట గ్రామాలను పర్యటించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తి, జనవరి 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి మండలంలోని తోటపల్లి, ఎల్లికట్ట గ్రామాలను ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పర్యటించారు. తోటపల్లి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మూడు కుటుంబాలను పరామర్శించి, వారి పిల్లల చదువుకు పూర్తి బాధ్యతను ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తీసుకుంటానని తెలిపారు. మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని కూడా అందించారు.
అదేవిధంగా ఎల్లికట్ట గ్రామంలోని చెన్న కేశవ స్వామి దేవాలయానికి మరియు హనుమాన్ దేవాలయానికి ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం అందిస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు, బిఆర్ఎస్ పార్టీ కల్వకుర్తి పట్టణ అధ్యక్షుడు మధు, బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు గణేష్, మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు బీమ్ బీమయ్య, గుమకొండ రాజు, కిషోర్, రామకృష్ణ, ఆంజనేయులు, పూరి రమేష్, ప్రవీణ్ కృష్ణ, నాగరాజు, పర్వతలు, ఆనంద్, శ్రీను నాయక్, మాజీ సర్పంచ్ సుశీల, హనుమంత్, యానక్ రమేష్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గణతంత్ర దినోత్సవం సందర్భంగా "స్వాతంత్ర్య సమరయోధుల" వేషాధరణతో ఉన్న బడి పిల్లలతో దేవరకొండ "శాసన సభ్యులు బాలు నాయక్"..

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**యాచారం జనవరి 26 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
యాచారం మండల పరిధిలోని నక్కర్త మేడిపల్లిలో హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీఐ కృష్ణంరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ కృష్ణంరాజు మాట్లాడుతూ... భారత రాజ్యాంగం గొప్పతనాన్ని సమాజంలో పోలీస్ కర్తవ్యాని సహచరులకు వివరించారు . అనంతరం సీట్లు పండ్లు పంపిణీ చేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఎస్ ఐ తేజం రెడ్డి పోలీస్ సిబ్బంది విద్యార్థులు యువకులు పాల్గొన్నారు

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ



**నల్గొండ, జనవరి 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
గణతంత్ర దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా కార్యాలయంలో జాతీయ పతాకాన్ని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోటి రెడ్డి, మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య తదితరులు పాల్గొన్నారు. వేడుకలు ఉత్సాహంగా జరుపుకుని, దేశభక్తి గీతాలు పాడారు. అనంతరం, పతాకావిష్కరణ చేసి, గణతంత్ర దినోత్సవానికి సంబంధించిన చరిత్రను గుర్తు చేసుకున్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**వనపర్తి, జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
జిల్లా ఐ డి ఓ సి ఆవరణలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు తో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్, అధికారులకు, వనపర్తి జిల్లా ప్రజలందరికీ 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో ఏఓ భాను ప్రకాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జూపల్లి భాస్కర్ రావు




**వెల్దండ, జనవరి 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి.లి ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సింగల్ విండో డైరెక్టర్లు, పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు ఈ వేడుకలో పాల్గొన్నారు. జూపల్లి భాస్కరరావు మాట్లాడుతూ, మహనీయులను స్మరించుకుంటూ భారత రాజ్యాంగ స్ఫూర్తితో అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజాస్వామ్యం పర్యవేక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, రాజు, ముక్తాల శేఖర్, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## కోనాపూర్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**కల్వకుర్తి, జనవరి 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: ఆమనగల్ మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన గొడుగు మమత (మల్లేష్ భార్య) కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 39 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో నిర్వహించబడింది. చొక్కును అందజేసే కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోడుగు వెంకటేష్, జాజాల శిరీష కుమార్ యాదవ్, జాజాల వెంకటేష్, ఓగు వెంకటేష్, సలయ్య, పెంటయ్య, శేఖర్, బొడ్డుపల్లి యాదమ్మ, మహేష్, బాల్ రెడ్డి, రుక్మారెడ్డి, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు పథకాలు ప్రారంభం



**కడ్తాల్, జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డు పథకాలను ఆదివారం కడ్తాల్ మండలం కోంగ్రుగని బోడు తండా గ్రామంలో అమనగల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నరసింహ, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, వైస్ చైర్మన్ గుడురు భాస్కర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి రాజేశ్వరి దేవి, ఎంపిడిఓ సుజాత తో కలిసి ప్రారంభించారు. గ్రామంలో ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని వారు అన్నారు, అనంతరం లబ్ధిదారులకు సంబంధిత పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి గుడురు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యట నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిచ్చ నాయక్, వేంకటేశ్, నరేష్ నాయక్, శేఖర్ గౌడ్, జంగిర్ అలీ, మండల అదికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో 76 వ గణతంత్ర వేడుకల ఘనంగా నిర్వహించారు



**వనపర్తి, జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
బీ ఆర్ యస్ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మాజీ గ్రంథాలయ చైర్మన్ లక్ష్మయ్య మాజీ మార్కెట్ చైర్మన్ రమేష్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జిల్లా గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, జాత్రు నాయక్ ,కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ ,తిరుమల్, కంచే రవి ,బండారు కృష్ణ, పరం జ్యోతి, రహీం, ఆవులరమేష్ , గులా%శీ% ఖాదర్,నీలం సామి, చిట్యాల రాము, జొహెబ్ హుసేన్, నరేష్ ,సూర్య వంశం గిరి, ఇమ్రాన్,హరిఫ్,సునీల్ వాల్మీకి,భాగ్య రాజు,గాలిగల్ల క్రాంతి,బంగాలిరఘు,అరుణ్ యాదవ్,సుగురు రామస్వామి,ముని,కవిత , సురేష్, సాయి బాబా,విజయ్ , ఖాదర్,నాగరాజు,శ్రీనివాసులు లక్ష్మణ్ శివ బిఆర్ ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ

డి ఎల్ పి ఓ రఘునాథ్ రెడ్డి



**వనపర్తి, జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
చిన్నంబాయి మండల ప్రజా పాలన స్పెషల్ ఆఫీసర్ గా విచ్చేసిన వనపర్తి జిల్లా డీఎల్పిఓ పల్లా రఘునాథ్ రెడ్డి ప్రభుత్వ ఆదేశాల మేరకే ఇందిరమ్మ ఇల్లు ప్రజలకు అందిస్తామని ఆయన అన్నారు. చిన్నంబావి మండల కేంద్రంలోని ఆయా ప్రభుత్వ కార్యాలయాలు తహసిల్దారు ఇక్బాల్ ఎంపీడీవో రమణారావు 176వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా భారత జాతీయ పతాకాన్ని లాంఛనంగా ఎగరవేశారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన పథకాలు ముఖ్యమైనవి నాలుగు లబ్ధిదారులైన ప్రజలకు అధికారలాచనాలతో ఇందిరమ్మ ఇండ్ల సంబంధిత పత్రాలను ప్రభుత్వ అధికారులు అందజేయడం జరిగింది

## జర్నలిస్టుల సేవలు అభినందనీయం..

ప్రముఖ న్యాయవాది, బి.వి.ఆర్ ట్రస్ట్ చైర్మన్ బూజల వెంకటేశ్వర్ రెడ్డి



**వనపర్తి, జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
నిస్వార్థంగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి ఎంతగానో కృషి చేస్తున్న జర్నలిస్టుల సేవలు అభినందనీయమని ప్రముఖ న్యాయవాది,బివిఆర్ ట్రస్ట్ చైర్మన్ బూజల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు.భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి జిల్లా కేంద్రంలో పనిచేసే పలువురు జర్నలిస్టులను శనివారం ఘనంగా సత్కరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం వార్తలు రాయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు మా మల్యాల బాలస్వామి, నరసింహ రాజ్,బిగ్ టీవీ అరుణ్, ఎన్టీవీ అంజి, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు



**వెల్దండ గురుకుల బాలికల పాఠశాలలో 76 గణతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రిన్సిపాల్ స్వర్ణ రత్నం ఉపాధ్యాయులు విద్యార్థులు**

# పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో పల్లె ప్రాంతాల్లో అమలు కానీ ప్రభుత్వ పథకాలు

**-కనీవిని ఎరుగని రీతిలో వందలాదిగా ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల పంపిణి**
**-పార్టీలకతీతంగా పథకాల అమలు**
**-లబ్ధిదారులకు ప్రోసిడింగ్స్ అందజేసిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**



**వనపర్తి, జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఇందిరమ్మ రాజ్యంలో నేడు గ్రామ గ్రామాన ఇందిరమ్మ పథకాల పండుగ కొనసాగుతోందని, ఒక్కో గ్రామంలో వందలాదిగా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల పంపిణీ జరుగుతోందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.జనవరి 26వ తేదీ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు గ్యారెంటీ లైన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా వనపర్తి మండలం అప్పాయిపల్లి, గోపాల్పేట మండలం చెన్నూరు, ఏదుల మండలం చీర్కపల్లి, రేవల్లి మండలం తలుపునూరు గ్రామాలలోని లబ్ధిదారులకు ఆయన ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో పల్లె ప్రాంతాల్లో ఎలాంటి ప్రభుత్వ పథకాలు అమలు కాలేదని, నేడు ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా అప్పయిపల్లి గ్రామానికి చెందిన 148 ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు, చెన్నూరు గ్రామంలో 23 మంది ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు, చీర్కపల్లి గ్రామంలో 41 మంది ఇందిరమ్మ లబ్ధిదారులకు, తలుపునూరు గ్రామంలో 128 మంది ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు ఓకే రోజు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన ప్రోసిడింగ్ పత్రాలను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు.గ్రామాలలో అర్హత గల ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు అవుతాయని,అదేవిధంగా సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా అందుతుందని, భూమిలేని నిరుపేదలైన రైతు కూలీలకు సైతం కాంగ్రెస్ ప్రభుత్వం 12,000 రూపాయల ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరున అందిస్తోందని తెలిపారు.అర్హులైన వారికి ఇందిరమ్మ పథకాలు అందలేదని నిరాశ చెందరాదని ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందుతాయని పేర్కొన్నారు.అధికారులు గ్రామాలలో విచారణ చేపట్టి ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాల లబ్ధిని చేకూర్చాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజల జీవితాల్లో వెలుగులే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

**- వ్యవసాయ రైతుల కమిషన్ చైర్మన్ ముదిరెడ్డి కోదండ రెడ్డి**



**యాచారం,జనవరి 26 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
ప్రజల జీవితాల్లో వెలుగు తీసుకురావటానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని వ్యవసాయ రైతుల కమిషన్ చైర్మన్ ముదిరెడ్డి కోదండ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన నాలుగు పథకాలు అయినటువంటి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు జనవరి 26 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే కార్యక్రమంలో భాగంగా యాచారం మండలం, తక్కల్లపల్లి గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేయగా ఈకార్యక్రమానికి వ్యవసాయ రైతుల కమిషన్ చైర్మన్ ముదిరెడ్డి కోదండ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన రేషన్ కార్డుల పంపిణీ , ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ,రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి వివరించారు, కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించిన మండల మాజీ ఎంపీపీ శ్రీ రాచర్ల వెంకటేశ్వర్లు ,ఈ కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపల్ ఛైర్మెన్ మర్రి నిరంజన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీలు శ్రీనివాస్ రెడ్డి, దెంది రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహ,బిలకంటి శేఖర్ రెడ్డి, ముదేడ్ల వెంకట్ రెడ్డి, గ్రామ మాజీ ఎంపీటీసీ గడల మాధవి మల్లేష్,రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలమోని రామకృష్ణ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గులాం అక్బర్, నాయిని సుదర్శన్ రెడ్డి, ముత్యాల వెంకట్ రెడ్డి, సురేందర్ రెడ్డి,దుస రమేష్,అమృత సాగర్, అంగోత్ వెంకటేష్, నర్రె బాష, కోరే జగదీష్,మండల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**యాచారం,జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా యాచారం మండల కేంద్రంలో 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండా ఎగరావేసిన యాచారం బిజెపి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్ అనంతరం అందరికి గణ తంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియచేసి భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వారి కమిటీ సభ్యులు కష్ట పడి రాజ్యాంగం రాసిన విషయం గుర్తుచేసుకున్నారు, ఇట్టి కార్యక్రమనికి ముఖ్య అతిథులగా ఎస్సి మోర్చా బిజెపి మాజి అధ్యక్షులు కొప్పు బాష , బీజేవైఎం రాష్ట్ర నాయకులు పగడాల శ్రీశైలం, మాజి సర్పంచ్ రాయకంటి విజయ్ కుమార్, జిల్లా నాయకులు గొల్లపల్లి శ్రీధర్ గౌడ్ గారు, మండల ఉపాధ్యక్షులు పత్తి రాజు, ప్రధాన కార్యదర్శి నడికుడి కృష్ణ, బిజెపి సీనియర్ నాయకులు సందీప్ రెడ్డి, శ్రీనివాస్ గుప్త, సంతోష్ గుప్త రామకృష్ణ, మాస్కు అబ్బయ్య, యెడల్లి సత్తయ్య రమేష్ ముదిరాజ్ బొడ్డు శేఖర్ zphs యాచారం స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అమనగల్ లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అమనగల్, జనవరి 26 (నీలగిరి ఎక్స్ప్రెస్)**
అమనగల్ పట్టణంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మరియు కిరాణం సంఘం అధ్యక్షులు శ్రీ కండె పాండురంగయ్య పాల్గొన్నారు. వేడుకలో జాతీయ పతాకావిష్కరణ, దేశభక్తి గీతాలాపన నిర్వహించారు. పాండురంగయ్య గారు మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవం భారత ప్రజలందరికీ గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సమాజంలో ఐక్యత, దేశభక్తి ని మరింతగా పెంపొందించాలనే ఆకాంక్షను వ్యక్తపరిచారు.

## కల్వకుర్తి లో డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక డ్రైవ్





**కల్వకుర్తి, జనవరి 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఈరోజు సాయంత్రం కల్వకుర్తి పట్టణంలో గచ్చుబాయి దగ్గర స్థానిక ఎస్ ఐ మాధవరెడ్డి సహకారంతో డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. కల్వకుర్తి పోలీసులు అప్రమత్తంగా ఉండటం వల్ల అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టవచ్చని ఎస్ ఐ మాధవరెడ్డి పేర్కొన్నారు. ప్రజల సహకారంతో పోలీసులు విజయవంతంగా ముందుకు సాగుతారని, పోలీసుల అప్రమత్తత వల్ల కొన్ని ప్రాణాలకు అడ్డుకట్ట వేయొచ్చని ప్రజలు అన్నారు. కల్వకుర్తిలో డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి ప్రత్యేక డ్రైవ్స్ అవసరమని ప్రజలు కోరుతున్నారు.



76గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వెల్దండ.ఎస్సై కురుమూర్తి Asi లు హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పారదర్శక ప్రజా పాలన, సంక్షేమ పథకాల అమలు





వనపర్తి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, జనవరి 26 (నీలగిరి ఎక్స్ప్రెస్):** వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రకారం, పారదర్శకమైన ప్రజాపాలనను అందించి, వారి ఆకాంక్షలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. మహాలక్ష్మి పథకం, రుణమాఫీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్, ఆత్మీయ భరోసా పథకాలు కూడా అమలవుతున్నాయని పేర్కొన్నారు. జిల్లా ఆసుపత్రికి 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ మంజూరు చేసి, మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. వనపర్తి జిల్లాలో 330 పడకల ఆసుపత్రిని 530 పడకల ఆసుపత్రిగా మారుస్తున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాఠశాల విద్యార్థుల దేశభక్తి నృత్య సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను కలెక్టర్ సందర్శించారు.

## కొండారెడ్డిపల్లిలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కేవీయన్ రెడ్డి





**వంగూరు, జనవరి 26 (నీలగిరి ఎక్స్ప్రెస్)** వంగూరు మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కెవియెన్ రెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమారెడ్డి పర్వతాలు, బొజ్జ కృష్ణారెడ్డి, ఏఈ మణిపాల్ రాము తదితర ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఈ వేడుకలో పాల్గొన్నారు. వేడుకలో జాతీయ పతాకావిష్కరణ, దేశభక్తి గీతాలాపన నిర్వహించారు. ఈ సందర్భంగా కెవియెన్ రెడ్డి మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవం ప్రతి భారతీయునికి గర్వకారణమన్నారు.

## పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



**షాద్ నగర్, జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో నోటు పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగులపల్లి గ్రామ బిజెపి నాయకులు కిరణ్ గౌడ్, శ్రీను చారి, లింగం, బెలగం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించడం ద్వారా వారి విద్యాభ్యాసానికి సహాయపడాలని ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో ఉత్సాహాన్ని పెంపొందించడంలో మరియు వారి విద్యాభ్యాసాన్ని ప్రోత్సహించడంలో సఫలమైంది.

## ఘనంగా. గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఎల్బీనగర్,జనవరి 26 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** హస్తినాపురం ఆర్యవైశ్య సంఘం ఆధ్వరయంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా చత్రపతి హిల్స్ పెద్దగుట్ట బియన్ రెడ్డినగర్ వద్ద జాతీయ జెండా ను అధ్యక్షులు నీలా మధుసూదన్ గుప్త ఆవిష్కరణ చేశారు. ఈకార్ర్యమంలో హస్తినాపురం ఆర్యవైశ్య సంఘం .. జిల్లా నాయకులు యువ విభాగం మహిళ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వంగూరు మండల కేంద్రంలో సంక్షేమ పథకాల ప్రారంభోత్సవం





**వంగూరు, జనవరి 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** వంగూరు మండల కేంద్రంలోని మిట్ట స ద గోడు గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాల పత్రాలను అచ్చంపేట ఎమ్మెల్యే మరియు రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ సభ్యులు కేవీయన్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేశినేని పండిత్ రావు, నాగర్ కర్నూల్ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ రాజేందర్, ప్రచార కమిటీ చైర్మన్ పాండురంగారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా గణతంత్ర వేడుకలు

**హన్మకొండ ప్రతినిధి జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** 76వ గణతంత్ర్య వేడుకల సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్లో అధ్యక్షుడు వేముల నాగరాజు జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం అతిథులతో కలసి జాతీయ గీతాలాపన చేశారు.ఈ సందర్భంగా వేముల నాగరాజు మాట్లాడుతూ క్లబ్ గౌరవ సభ్యులకు ఫిబ్రవరి మొదటి వారం నుండి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించనున్నామని ప్రకటించారు.క్లబ్ లో సభ్యత్వం లేని వారు ఏదైనా సమాచారం కోసం వస్తే అభ్యంతరం లేదని,కానీ పదే పదే వచ్చి క్లబ్ వాతావరణాన్ని చెడగొడితే ఊరుకోబోమని హెచ్చరించారు.అర్హత ఉన్న వర్కింగ్ జర్నలిస్టులైన క్లబ్ సభ్యుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని అన్నారు.కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ పూర్వ బాధ్యులు,వివిధ యూనియన్ల నేతలు పీవీ మదన్



మోహన్,పిన్నా శివకుమార్,గడ్డం కేశవమూర్తి, గడ్డం రాజిరెడ్డి,శ్రీ రాం రాంచందర్, మసకపురి సుధాకర్,తోట సుధాకర్,అర్షం రాజ్ కుమార్, తడక రాజ్ నారాయణ,కంకణాల సంతోష్,మ్యాడం రజినీకుమార్, బూరం ప్రశాంత్,తాల్లపల్లి వేణు, ప్రెస్ క్లబ్ కోశాధికారి బోల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, బొడిగె శ్రీనివాస్,కొడిపెల్లి దుర్గాప్రసాదరావు,అల్లం రాజేష్ వర్మ,యంసాని శ్రీనివాస్,జాయింట్ సెక్రెటరీ వలిశెట్టి సుధాకర్,పొడిచెట్టి విష్ణువర్ధన్,ఈసీ మెంబర్లు వీరగోని హరీష్, దొమ్మటి శ్రీకాంత్,ఎండీ నయీం,ఆంజనేయులు,నజీవయ్య తదితరులు పాల్గొన్నారు.అధ్యక్షులు వేముల నాగరాజు పుట్టినరోజు సందర్భంగా క్లబ్ హాలో లో జర్నలిస్టుల మధ్య కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 సంవత్సర క్యాలండర్ ను ఆవిష్కరించారు.

## సూరలక్ష్మి కాటన్ మిల్లో ఘనంగా గణతంత్ర వేడుకలు




**ఆమనగల్, జనవరి 26 (నీలగిరి ఎక్స్ప్రెస్)** ఆమనగల్ పట్టణంలో ఐఎన్టియుసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్ ఆధ్వర్యంలో సూరలక్ష్మి కాటన్ మిల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ఎంగళి ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ, 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు ప్రతి భారతీయునికి గర్వకారణమన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం, స్వాతంత్ర్యం రాకలో కార్మికుల కృషి ఎంతగానో ఉందని గుర్తు చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన కాంగ్రెస్ మండల & పట్టణ అధ్యక్షులు జగన్, మానయ్య, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ అధ్యక్షులు రాములు, బ్లాక్ కాంగ్రెస్ యాట నర్సింహా, మార్కెట్ డైరెక్టర్ రంగయ్య, కృష్ణ నాయక్, అప్పం శ్రీను, అనంతరెడ్డి, గోపాల్ రాగ్యానాయక్, మిట్ట నారాయణ, కాదర్బై, మైసయ్య, రవి, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కరీం, సురేష్, మహేష్, రాజు, చందర్, శ్రీపాల్ తదితరులు పాల్గొన్నారు.


# మాచర్ల రమేష్ జన్మదిన వేడుకలు

**మహబూబాబాద్ జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఆత్మీయులు స్నేహశీలి 5 ఏ ఎం వాకర్స్ మిత్రుడు మాచర్ల రమేష్ జన్మదిన సందర్భంగా బైపాస్ రోడ్ లో ఉన్న తిరుమల నర్సరీ గార్డెన్ యందు జన్మదిన వేడుకలు మిత్రబృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది, మా అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డుపల్లి ఉపేంద్రం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి ఒక పూల మొక్కను బహుకరించిన మిత్రబృందం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించిన సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి , అంబేద్కర్ సంఘం నాయకులు కామ సంజవ రావు, ఉషోదయ వాకర్ అసోసియేషన్ పాల బిందెల మల్లయ్య, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటరమణ ,ఏబిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇనుగుర్తి సుధాకర్,



భగత్ సింగ్ స్టడీ సర్కిల్ అధ్యక్షులు కళ్ళం వీరారెడ్డి, టు వీలర్ అసోసియేషన్ అధ్యక్షులు మండల విక్రం గౌడ్, ఉపాధ్యాయులు సదానందం, సుధీర్ రెడ్డి రాజేందర్, మెడికల్ రవి, పరంధామయ్య, మా అసోసియేషన్ కార్యదర్శి మందుల రఘు ,జనం సాక్షి రిపోర్టర్ మధు, సమ్మట వెంకన్న గౌడ్, తెల్లబోయిన లక్ష్మయ్య , తదితరులు పాల్గొని కార్యక్రమం విజయంతం చేయడం జరిగింది.








# మనదే ఇదంతా.. రవితేజ 'మాస్ జాతర' గ్లింప్స్ రిలీజ్

మాస్ మహరాజా రవితేజ హీరోగా భాను భోగవరపు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'మాస్ జాతర'. 'మనదే ఇదంతా' ట్యాగ్‌లైన్. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. శ్రీలీల కథానాయికగా కనిపించనున్న ఈ చిత్రం మే 9న థియేటర్‌లలో సందడి చేయనుంది. నేడు రవితేజ పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆయనకు చిత్రబృందం శుభాకాంక్షలు తెలుపుతూ.. 'మాస్ జాతర' అంటూ గ్లింప్స్ రిలీజ్ చేశారు.టైటిల్‌కు తగినట్లుగానే మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉంది ఈ గ్లింప్స్. చాలా రోజుల తర్వాత పాత రవితేజ కనిపించబోతున్నాడని.. రవితేజ అభిమానులు కోరుకునే అన్ని అంశాలుంటాయని చిత్రబృందం తెలిపింది. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతాన్నందిస్తున్నారు.

# హైప్ పెంచేస్తున్న సుధీర్ బాబు సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ జటాధర లుక్

టాలీవుడ్ యాక్టర్ నవ దళపతి సుధీర్ బాబు నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ జటాధర . తెలుగు, హిందీ బైలింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ దశలో ఉంది. రిపబ్లిక్ డే సందర్భంగా వెంకట్ కల్యాణ్ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్‌ను షేర్ చేశారు. పాపులర్ జీ స్టూడియోస్ ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం కానుంది. యాక్షన్‌తో నిండిన, ఉత్కంఠభరితమైన సన్నివేశాలతో సాగే జటాధార మీ మనసును కదిలించబోతుంది. షూటింగ్ ఫిబ్రవరిలో ప్రారంభమవుతుంది. అంటూ రిపబ్లిక్ డే సందర్భంగా అప్‌డేట్ అందించారు మేకర్స్. అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించే నిర్మాణ విలువలతో సినిమా ఉండబోతున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమా షూటింగ్ త్వరలోనే మొదలు కానుంది. ఈ చిత్రాన్ని శివన్ నారంగ్, ప్రేర్నా అరోరా, నిఖిల్ నందా, ఉజ్వల్ ఆనంద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గతేడాది హరోం హర, మా నాన్న సూపర్ హీరో సినిమాలో ప్రేక్షకుల ముందుకొచ్చాడు సుధీర్ బాబు. ఈ సారి రూటు మార్చి సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌తో రాబోతుండటంతో ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెరిగిపోతుంది.



# హ్యాపీ రిపబ్లిక్ డే అంటూ అర్జున్ సర్కార్ సెల్యూట్..

## హిట్ 3 లుక్‌తో నాని థియేటర్లలోకి వచ్చే టైం ఫిక్స్

గతేడాది సరిపోదా శనివారం సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు నాని ఈ స్టార్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి హిట్ ఫ్రాంచైజీ హిట్ 3 ఇప్పటికే శైలేష్ కొలను దర్శకత్వంలో వచ్చిన హిట్, హిట్-2 చిత్రాలు సూపర్ హిట్‌గా నిలిచాయి. ఇక హిట్ 3 కోసం అర్జున్ సర్కార్ డ్యూటీలో చేరిపోయాడు.. అంటూ మేకర్స్ నాని పాత్రపై స్నీక్ పీక్ అందిస్తూ గ్లింప్స్ విడుదల చేశారని తెలిసిందే.మంచు పర్వతాల మధ్య కారుతో దూసుకుపోతున్న హిట్ ఆఫీసర్‌ని ఇద్దరు పోలీస్ ఆఫీసర్లు ఛేజ్ చేస్తున్న సన్నివేశాలు హైప్ పెంచేస్తున్నాయి. భారతదేశం, భారతీయుల అమర స్ఫూర్తికి వందనం. హిట్ టీం తరపున గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. HIT 3 2025 మే 1న ప్రపంచవ్యాప్తంగా సినిమా థియేటర్లలోకి వస్తోందని తెలియజేస్తూ కొత్త లుక్ విడుదల చేశారు. నాని గన్ పట్టుకొని సెల్యూట్ చేస్తున్న పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రాన్ని వాల్‌పోస్టర్ సినిమా, నాని హోం బ్యానర్ యునానిమస్ ప్రొడక్షన్స్ పై ప్రశాంతి త్రిపురనేని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే హిట్ ఆఫీసర్ అర్జున్ సర్కార్‌గా నాని సిగార్ తాగుతూ, రక్తపు చేతులతో కారు నడుపుతూ, మరోవైపు గొడ్డలితో స్టైలిష్‌గా కనిపిస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాడు నాని. ఈ చిత్రానికి మిక్కీ జె మేయర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# అఖండ 2 నుంచి ప్రగ్యా జైస్వాల్ ఎందుకు తప్పుకుంది..?



అఖండ 2లోకి కొత్త హీరోయిన్ వచ్చింది.. ఆల్రెడీ ఉన్న హీరోయిన్ వెళ్లిపోయింది. దాంతో నందమూరి అభిమానుల్లోనే కాదు బయట కామన్ ఆడియన్స్‌లో కూడా అనుమానాలు మొదలయ్యాయి. బాలయ్య హీరోగా బోయపాటి శ్రీను తెరకెక్కిస్తున్న అఖండ 2 షూటింగ్ లో వేగంగా జరుగుతుంది. అక్కడే కొన్ని కీలకమైన సన్నివేశాలు చిత్రీకరిస్తున్నాడు దర్శకుడు బోయపాటి. ఇక మ్యాటర్ ఏంటంటే.. ఈ సినిమా నుంచి ప్రగ్యా జైస్వాల్ తప్పుకుంది. ఆమె స్థానంలోకి సంయుక్త మీనన్ వచ్చింది. ఈ మధ్యే బాలయ్యతో కలిసి ఓ గోల్డ్ యాడ్ చేసింది సంయుక్త. అలాగే ఆయనతో కలిసి ఓ షాపింగ్ మాల్ ఓపెనింగ్‌కు కూడా వచ్చింది.బహుశా ఆ పరిచయంతోనే అఖండ 2 హీరోయిన్ రేసులో సంయుక్త ముందుంది. అయితే సంయుక్త రావడం వరకు ఓకే కానీ బాలయ్యతో ఇప్పటికే రెండు సినిమాలు చేసిన ప్రగ్యా జైస్వాల్ ఈ సినిమా నుంచి తప్పుకోవడమే అందరికీ ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇప్పటికే అఖండతో పాటు మొన్నొచ్చిన డాకు మహారాజ్‌లోనూ ప్రగ్యా నటించింది. బాలయ్యతో ఈమెది బ్లాక్‌బస్టర్ జోడీ కూడా. ఇంత రిలేషన్ ఉన్నా ఎందుకు సినిమా నుంచి తప్పుకుంది అనేది అర్థం కాని విషయం చాలా మందికి. అసలు ఈమె తప్పుకుందా లేదంటే తప్పించారా అనే అనుమానాలు కూడా ఉన్నాయి. అయితే తనకు తానుగా అఖండ 2 నుంచి ప్రగ్య బయటికి వచ్చిందని తెలుస్తుంది. సినిమాలో ఈమె 17 ఏళ్ళ అమ్మాయికి తల్లిగా నటించాల్సి ఉంది.. ఇలా చేస్తే తన ఇమేజ్ మారిపోతుందనే భయంతోనే ఈమె తప్పుకుందని తెలుస్తుంది. అఖండలో ఉన్న చిన్నపాప పెరిగి పెద్దైన తర్వాత ఆమెకు ఓ సమస్య వస్తే.. అప్పుడు మాటిచ్చి వెళ్లిపోయిన అఖండ మళ్లీ వెనక్కి వచ్చి ఆ సమస్యను ఎలా తీరుస్తాడు అనే కథతోనే అఖండ 2 వస్తుంది. అంత పెద్ద అమ్మాయికి అమ్మగా చేస్తే కెరీర్‌లో ఇబ్బందులు వస్తాయనే ప్రగ్యా ఈ సినిమా నుంచి తప్పుకుందని వార్తలొస్తున్నాయి. మరి ఆ 17 ఏళ్ళ అమ్మాయి తల్లిగా సంయుక్త మీనన్ ఎలా సెట్ అవుతుందో చూడాలిక.

# 'దళపతి 69' నుంచి విజయ్ సెకండ్ లుక్ రిలీజ్



తమిళ సూపర్ స్టార్ దళపతి విజయ్ మరికొన్ని రోజుల్లో సినిమాలు దూరమవుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన విజయ్ తమిళ వెట్రి కళగం అనే పార్టీని స్థాపించాడు. ఇక నుంచి తాను పూర్తిగా రాజకీయల్లోనే ఉంటానని.. ఇదే తన చివరి చిత్రం అంటూ దళపతి69 ప్రాజెక్ట్‌ను ప్రారంభించాడు. జన నాయగన్ (ప్రజల నాయకుడు) అనే టైటిల్‌తో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను కార్తీ (ఖాకీ) సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న హెచ్.వినోద్ దర్శకత్వం వహించబోతున్నాడు.రిపబ్లిక్ డే కానుకగా ఈరోజు ఉదయం చిత్రం నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టైటిల్‌ను రివీల్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా మూవీ నుంచి విజయ్ సెకండ్ లుక్ పోస్టర్‌ను వదిలారు. కొరడా పట్టుకుని ఉన్న విజయ్ లుక్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించనుండగా.. కన్నడ టాప్ బ్యానర్ కేవీఎన్ ప్రొడక్షన్ ఈ మూవీని నిర్మించనుంది. ప్రేమలు ఫేమ్ మమితా బైజు ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాను అక్టోబర్ 2025న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.